క్లుప్తంగా

సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కౌడిపల్లి(నర్సాపూర్): వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏడీఏ పద్మ తెలిపారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్‌లో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంటలో మెడ విరుపు తెగులు గమనించినట్లు చెప్పారు. పంటలో ఏ సమస్యలున్నా వ్యవసాయ అధికారులను తెలియచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈఓ రాజశేఖర్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

పాటల సీడీ ఆవిష్కరణ



సునీతారెడ్డితో పాటల సీడీని ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సాపూర్: పట్టణంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పేరుతో తయారు చేసిన పాటల సీడీని సునీతారెడ్డితో కలిసి హత్నూర మండల బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్, భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శివశంకర్‌రావు తయారు చేయించిన పాటల సీడీని ఆవిష్కరించిన అనంతరం పాటలు ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రదర్శించారు. కార్యక్రమంలో సునీతారెడ్డితో పాటు నియోజకవర్గంలోని పలువురు బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న మాధవానంద సరస్వతీ

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ధర్మారం గ్రామంలో హనుమాన్, మండల కేంద్రం మాసాయిపేటలో ఎల్లమ్మ దేవాలయాల్లో ప్రథమ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హోమం, అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎల్లమ్మ బోనాలు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎరగ్రండ్ల గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు రెండు రోజుల కొనసాగుతున్నాయి. వేడుకల్లో రెండో రోజు గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు.

కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్



అల్లాదుర్గం పరీక్ష కేంద్రం హాల్ ఎదుట విద్యార్థులకు ఏర్పాటు చేసిన నీటి బిందె

అల్లాదుర్గం(మెదక్): పది పరీక్షలకు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముందే ఆదేశాలు జారీ చేశారు. కానీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. 157 మంది విద్యార్థులకు మూడు బిందెల్లో మంచి నీళ్లు అందిస్తున్నారు. కొన్ని గదుల్లో ఫ్యాన్లు తిరగక పోగా, కరెంట్ స్విచ్ బోర్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఇది అల్లాదుర్గం పరీక్ష కేంద్రం దుస్థితి. అల్లాదుర్గం పరీక్ష కేంద్రంలో ఐదు గదుల్లో 157 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. పై అంతస్తులోని ఓ గదిలో ఫ్యాన్లు తిరగడం లేదు.

పరీక్ష కేంద్రం తనిఖీ

రేగోడ్(మెదక్): స్థానిక మోడల్ హైస్కూల్ పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ బుచ్చానాయక్, అల్లాదుర్గం డిప్యూటీ తహసీల్దార్ నయీమ్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రతీ పరీక్ష గదికి వెళ్లి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా.. ప్రశాంతంగా జరుగుతున్నాయని ఫ్లయింగ్ స్క్వాడ్ బుచ్చానాయక్ సాక్షితో తెలిపారు.

మనోహరాబాద్(తూప్రాన్): విద్యార్థులకు ఇక్కట్లు కాకుండా పకడ్బందిగా పరీక్షలు నిర్వహించాలని నిర్వాహకులకు ఆర్డీఓ శ్యాం ప్రకాష్ సూచించారు. మంగళవారం మండలంలోని కాళ్లకల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఉపాధి కూలీలు ఎండకు జాగ్రత్తలు పాటించాలి

మనోహరాబాద్(తూప్రాన్): ఉపాధిహామీ కూలీలు తాము చేపట్టే పనుల వద్ద పలు జాగ్రత్తలు పాటించాలని, ఎండకు తగినట్టుగా జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు సూచించారు. మంగళవారం ఎన్ఆర్ఈజీఏస్‌లో భాగంగా మండలంలోని గౌతోజీగూడెంలో ఉపాధిహామీ పనులు చేపడుతున్న వారికి ఎండ తగలకుండా వారికి టోపీలను అందించారు. వీరి వెంట ఉప సర్పంచ్ రేణుకుమార్, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేశ్, సీఏ అశ్విని, తదితరులున్నారు.

గ్రామాల్లో బెల్ట్‌షాపులపై చర్యలేవి?

రామాయంపేట సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిరసన



ఎక్సైజ్ ఎస్ఐ, ఎంపీటీసీకి మధ్య వాగ్వాదం

రామాయంపేట(మెదక్): మండల పరిధిలోని గ్రామాల్లో కల్తీ కల్లు విక్రయాలు జరుగుతున్నాయని, బెల్ట్‌షాపులపై చర్యలు తీసుకోరా అని రామాయంపేట సర్వసభ్య సమావేశంలో సభ్యుల నిరసన తెలిపారు. మంగళవారం రామాయంపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ భిక్షపతి అధ్యక్షతన తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మాపూర్ ఎంపీటీసీ నాగులు, ఝాన్సిలింగాపూర్ సర్పంచ్ పంబాల జ్యోతి సమావేశంలో మాట్లాడుతూ.. బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నా.. ఎక్సైజ్ అధికారులు ఎంతమాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. బెల్ట్ షాపులతో అమాయకులు మృతి చెందుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఎంపీపీ భిక్షపతి మాట్లాడుతూ.. గ్రామాల్లో కల్తీకల్లు విక్రయాలు కొనసాగుతున్న మాట వాస్తవమేనన్నారు. ఈ విషయమై ఎవరూ పట్టించుకోకపోవడంతో ప్రగతి ధర్మారం, కోనాపూర్ గ్రామాల్లో ప్రజలే స్వచ్ఛంగా మద్యపాన నిషేధం విధించుకున్నారన్నారు. ఈ సందర్భంగా సభ్యుడు నాగులుకు, ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థకు మధ్య సమావేశంలో వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతీ నెలా కల్లు దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో గంజాయి, మద్యం అమ్మితే తమ దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో నిర్మించిన వైకుంఠధామాలకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలేదని ఎంపీటీసీ నాగులు ఆరోపించగా, బడ్జెట్ మంజూరు కాకపోవడంతో పనులు జరగడంలేదని విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్ అన్నారు. ఝాన్సిలింగాపూర్ గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిశీలించాలని సర్పంచ్ జ్యోతి విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ ఉమాదేవి మాట్లాడుతూ.. ఝాన్సిలింగాపూర్, కాట్రియాల తండాలో నెలకొన్న నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. ఝాన్సిలింగాపూర్ పెద్ద చెరువు సర్వే చేయించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేయగా, త్వరలో సర్వే చేయిస్తామని ఇరిగేషన్ అధికారి కుషాల్ అన్నారు.

విలువలతో కూడిన విద్య కావాలి

మాధవానంద సరస్వతీ స్వామి



నృత్య ప్రదర్శనను తిలకిస్తున్న స్వామివారు

కొల్చారం(నర్సాపూర్): విలువలతో కూడిన విద్య విద్యార్థులకు కావాలని మాధవానంద సరస్వతి స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని రంగంపేటలో అందించడంలో విద్యా భారతి ద్వారా కొనసాగుతున్న సరస్వతీ శిశు మందిరం వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాధవానంద సరస్వతీ స్వామి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రారంభించారు. కార్యక్రమంలో చిన్నారుల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ఆయన విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యుడు నవీన్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొద్దుల రమేశ్‌బాబు, రంగంపేట పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, ముఖ్య సలహాదారులు వెంకటేశం, ప్రభు లింగం, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, వీరేశం పాల్గొన్నారు.

పంట పరిశీలన



పంటను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి యాదగిరి

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని సంకాపూర్, వల్లూరు గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారులు పర్యటించారు. ఈమేరకు మండల వ్యవసాయ అధికారి యాదగిరి సంకాపూర్‌లో పంటచేలను పరిశీలించారు. పంటచేలకు ఆశించిన చీడ, పీడల నివారణకుగాను తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను వివరించి ఆయన రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు విజృంభన, దివ్య మండల పరిధిలోని వల్లూరు, జప్తి శివనూర్ గ్రామాల్లో పర్యటించి పంటచేలను పరిశీలించారు. పంటకోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వారు వివరించారు. పంటలకు చీడపీడలు ఆశిస్తే వెంటనే సంప్రదించాలని వారు సూచించారు.

మహిళా క్లినిక్‌లతో మెరుగైన వైద్యం



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా క్లినిక్‌ల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నరని ఎంపీడీఓ శంకర్ అన్నారు. మంగళవారం అల్లాదుర్గం మహిళ క్లినిక్, గడిపెద్దాపూర్, ముస్లాపూర్ గ్రామాల్లో వన నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ మంగళవారం అల్లాదుర్గం ఆరోగ్య కేంద్రంలో మహిళలకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నర్సరీలలో మొక్కలు ఎదిగేందుకు ఉపాధి సిబ్బంది కృషి చేయాలన్నారు. వచ్చే హరితహారం కార్యక్రమానికి మొక్కలు సిద్ధం చేయాలన్నారు. నర్సరీలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సయ్యద్, కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో బలగం సినిమా ప్రదర్శన



ఖాజాపూర్‌లో సినిమా వీక్షిస్తున్న గ్రామస్తులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్, అంబాజిపేట గ్రామాల్లో సోమవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యాదగిరి తదితరులు, గ్రామస్తులతో కలిసి బలగం సినిమాను చూశారు.

కంటి వెలుగు ప్రారంభం



టేక్మాల్(మెదక్): కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, సర్పంచ్

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎల్లంపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ స్వప్న ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు భిక్షుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, డాక్టర్ అర్చన, కంటి వెలుగు నోడల్ అధికారి సుగుణాకర్, ఆప్తోమెట్రిస్ సుమలత, డీఈఓ రాజ్‌కుమార్, ఏఎన్ఎంలు మంగమ్మ, అనసూజ, ఎల్లంపల్లి గ్రామాధ్యక్షుడు మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేటతో పాటు మండల పరిధిలో మూసాపేట గ్రామంలో కొనసాగుతున్న కంటి వైద్య శిబిరాన్ని జిల్లా డీఎఫ్, మండల ప్రత్యేక అధికారి రవిప్రసాద్ మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యులు రజని, కవిత, వైద్య సిబ్బంది సాయిలు, సంతోష, నాగమణి, స్వప్న, సంపూర్ణ, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఫారెస్ట్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి



రికార్డులను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని మహిళలు తమ ఆరోగ్య పరీక్షలను తప్పకుండా చేయించుకోవాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళలకు ఇక్కట్లు కలుగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అందులో భాగంగానే ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక పరీక్షలు, మెదక్ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్సలు సైతం నిర్వహిస్తారన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, ఏపీఓ పెంటాగౌడ్, వైద్యులు జ్యోత్స్నదేవి తదితరులున్నారు.

పట్లోళ్ల మల్లికకు జీవనది ఫౌండేషన్ అవార్డు



అవార్డు అందుకుంటున్న పట్లోళ్ల మల్లిక

మెదక్ మున్సిపాలిటీ: భారత జాగృతి మెదక్ జిల్లా అధ్యక్షురాలు మల్లిక జీవనది ఫౌండేషన్ అవార్డు అందుకున్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. జీవనది వ్యవస్థాపక అధ్యక్షురాలు లక్ష్మీదుర్గ ఆధ్వర్యంలో అవార్డు అందుకున్నారు. జాగృతి ఆధ్వర్యంలో జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను గుర్తింపుగా ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. అనంతరం జీవనది ఫౌండేషన్ నేషనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీగా పట్లోళ్ళ మల్లికను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జీవనది వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీదుర్గ, అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తెల్లకంకితో రైతులకు నష్టం



వరి పంటను పరిశీలిస్తున్న సురేఖ

నర్సాపూర్ రూరల్: యాసంగి వరి పంటలో తెల్లకంకి కారణంగా ఈసారి దిగుబడి తగ్గి రైతులు నష్టపోతున్నారని నర్సాపూర్ వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి సురేఖ తెలిపారు. మంగళవారం మండలంలోని లింగాపూర్, చిప్పల్‌తుర్తి గ్రామాల్లోని వరి పంటను ఏఈఓలు దుర్గా ప్రసాద్, తేజస్వినిలతో కలిసి పరిశీలించారు. కాండంతో పురుగు, మెడ విరుపు తెగులుతో తెల్ల కంకి ఏర్పడుతుందన్నారు. రైతులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో లింగాపూర్, చిప్పల్‌తుర్తి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **దివ్యాంగులకు బస్‌పాస్ జారీ శిబిరం**

కొల్చారం(నర్సాపూర్): మెదక్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్ జారీ చేసే శిబిరాన్ని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో డీఎం రవీందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **'అధికారంలోకి వస్తే డబుల్ బెడ్రూం మంజూరు చేస్తాం'**

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వెంటనే డబుల్ బెడ్రూం ఇళ్లను మంజూరీ చేస్తామని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుబ్బాక ఆత్మగౌరవ యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని బోనాల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా బోనాల ఎస్సీ కాలనీ పిట్టలవాడను సందర్శించి, సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్, నవీన్, గణేశ్, స్టాలిన్, నర్సింలు, సంతోష్, శంకరయ్య, వెంకటి, శ్రీను, అంజనేయులు, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **రాష్ట్ర గౌడసంఘం మండలాధ్యక్షుడిగా సంతోష్‌గౌడ్**



కౌడిపల్లి(నర్సాపూర్): రాష్ట్ర గౌడసంఘం కౌడిపల్లి మండల అధ్యక్షుడిగా ధర్మాసాగర్ గ్రామానికి చెందిన బాలగోని సంతోష్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మగళవారం రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మండల గౌడసంఘం కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడిగా సంతోష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా లింగంగౌడ్, సత్యాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుభాష్‌గౌడ్, వెంకట్‌గౌడ్, కోశాధికారిగా కిషోర్‌గౌడ్, కార్యదర్శులుగా అశోక్‌గౌడ్, రాయగిరిగౌడ్, ప్రభాకర్‌గౌడ్, తదితరులను ఎన్నుకున్నారు. దీంతోపాటు యూత్ అధ్యక్షుడిగా కిరణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మధుగౌడ్, దశరత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుగౌడ్, కోశాధికారిగా మల్లేశ్‌గౌడ్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రం, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **6న కాళ్లకల్‌లో తైబజార్ వేలంపాట**

మనోహరాబాద్(తూప్రాన్): ఈ నెల 6న కాళ్లకల్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో తైబజార్ వేలంపాట నిర్వహించనున్నట్లు సర్పంచ్ మల్లేశ్, ఈఓ శంకర్‌గౌడ్ తెలిపారు.

కుక్కల బెడద అరికట్టాలి

నార్సింగి మండల సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి



మాట్లాడుతున్న నార్సింగి ఎంపీపీ సబిత

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని పలు గ్రామాల్లో కుక్కల బెడత తీవ్రతరమైందని, వాటిని అరికట్టాలని సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం నార్సింగి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఉపాధ్యక్షురాలు సుజాత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. కుక్కల బెడదతో చిన్న పిల్లలు బయటకు రావాలంటేనే జంకుతున్నారని వాపోయారు. ఎంపీటీసీ సత్యనారాయణ మాట్లాడుతూ.. రేషన్ కార్డులో మనుషులు బతికున్నా.. చనిపోయినట్లు తెలుపుతూ వారి పేర్లు రేషన్ కార్డులో తొలగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆర్ఐ నవీన్ మాట్లాడుతూ.. మండలం 157 కల్యాణలక్ష్మి, షాదీముభారక్ దరఖాస్తులు రాగా, వాటిని విచారించి ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. శేరిపల్లి గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమం కింద పనులు పూర్తిచేయగా, హెచ్ఎం, విద్యాకమిటీ చైర్మన్ డబ్బులు ఇవ్వడం లేదని సర్పంచ్ మల్లేశం ఆరోపించారు. మండల వ్యవసాయ అధికారి యాదగిరి మాట్లాడుతూ.. మండలంలో 13 మంది రైతులు మృతిచెందగా, 11 మందికి రైతుబీమా కింద ఒక్కొక్కరికి రూ. ఐదు లక్షలు వారి ఖాతాల్లో జమ అయినాయన్నారు. ఎంపీపీ సబిత మాట్లాడుతూ.. మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామన్నారు. సర్వసభ్య సమావేశంలో చర్చకు వచ్చిన సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామన్నారు. సామవేశంలో ఎంపీడీఓ ఆనందమేరి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే కేసీఆర్ లక్ష్యం

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో మాసాయిపేటలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రాథమిక దశలో కంటిజబ్బులను గుర్తించి సకాలంలో చికిత్స తీసుకుంటే అంధత్వం నుంచి బయటపడవచ్చనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్‌లు మదుసూధన్ రెడ్డి, నర్సింలు ఎంపీటీసీలు కృష్ణారెడ్డి, నవనీత శ్రీనివాస్, నాయకులు నరేందర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నాగరాజు, నర్సింలు ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఎంపీఓ విఘ్నేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



టేక్మాల్(మెదక్): పనులు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో సర్పంచ్ స్వరూప ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీపీ స్వప్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఇందులో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు భిక్షుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ విక్రంగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఈశ్వరప్ప, నాయకులు అంజయ్య, వీరప్ప, రాజుగౌడ్, రాజేశ్వర్‌గౌడ్, భూషణం, వీరప్ప పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో మంగళవారం సర్పంచ్ శ్రీనివాస్ సీసీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించారు. వార్డు మెంబర్లు, గ్రామ నాయకులున్నారు.

అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

కౌడిపల్లి(నర్సాపూర్): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాల మహానాడు మండల అధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. మంగళవారం కౌడిపల్లి ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మన్నె భిక్షపతి, కుమార్, శ్రీనివాస్, భూషణం, మోసయ్య, పద్మారావు, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు

సన్మానం



శివప్రసాద్‌ను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం సభ్యులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రానికి చెందిన పురోహితుడు రావికోటి మఠం శివప్రసాద్ తెలుగు వెలుగు సాహితి సంస్థ ద్వారా మహానంది పురస్కారం పొందడంతో గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం గ్రామ అధ్యక్షుడు ఎర్రగంటి కిష్టయ్య, సంఘం నాయకులు శ్రీమాన్, శంకర్, శ్రీనివాస్, కృష్ణ, బాల్‌రాజ్, నర్సింలు, చంద్రయ్య తదితరులున్నారు. అలాగే సర్పంచ్ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ జీవన్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, పురోహితులు శివప్రసాద్‌ను సత్కరించారు.

రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ప్రకటించాలి



దీక్షలకు మద్దతు పలుకుతున్న ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్

రామాయంపేట(మెదక్): రామాయంపేట ప్రజల చిరకాల కోరికగా మారిన రెవెన్యూ డివిజన్ మంజూరు చేయాలని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రామాయంపేటలో తొమ్మిదో రోజు కొనసాగుతున్న దీక్షలను మంగళవారం ఆయన సందర్శించి, తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో అఖిల పక్షం నేతలు, పార్టీ ప్రతినిధులు నరేందర్, ధర్మేందర్, అభిజిత్ యాదవ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వీఓఏ సమ్మె



వినతిపత్రం ఇస్తున్న వీఓఏలు

శివ్వంపేట(నర్సాపూర్): తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఐకేపీలో విధులు నిర్వర్తిస్తున్న వీఓఏలు రెండో రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఐకేపీ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వీఓఏల సంఘం మండల అధ్యక్షురాలు సంతోష మాట్లాడుతూ.. వేతనాలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాల పెంపుతో పాటు 10 లక్షల బీమా సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం, సుగుణ, సంధ్య, శంకర్, రాణి, లక్ష్మి, నరేష్, ఫరీద్, నస్రీన్, లత, సుజాత, లత, రేణుక, మానస పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం రూ. 18వేలు అమలు చేయాలని మండల వీఓఏల సంఘం అధ్యక్షుడు ఏసు డిమాండ్ చేశారు. మంగళవారం ఐకేపీ కార్యాలయం వద్ద వీఓఏలు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వీఓఏలు రాజశేఖర్, శశిరేఖ, దేవా, సుధాకర్, లాల్యా, జ్యోతి, శాఖయ్య, లావణ్య, జ్యోతి, శ్రీశైలం, స్రవంతి, లావణ్య, స్వాతి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.